# భవిత


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




**నేను 16-1182వ సంవత్సరంలో ఉదయం 5-55 ని॥లకు పుట్టాను. నాకు ప్రభుత్వ ఉద్యోగం ఎప్పుడు రావచ్చు?**

**- సన్నిధి శ్రీకాంత్, నంద్యాల**

మీరు అనూరాధ నక్షత్రం, తులాలగ్నంలో పుట్టారు. బుధ/రాహు దశ నడుస్తున్నది. అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అయినా 2011 మేలోగా ప్రయత్నించండి. కుడిచేతి మధ్యవేలికి ఇంద్రనీలం ధరించండి.

★★★

**నమస్తే మేడమ్. నేను 14-6-60 తేదీన, ఉదయం 4-25 ని॥లకు పుట్టాను. నాకు దయచేసి కళత్ర సమస్య, పరిష్కార మార్గాలు తెలియజేయండి.**

**- లింగం ముద్దులేటి స్వామి, కర్నూలు జిల్లా**

మీ జన్మ సమయాన్ని బట్టి మీరు దనిష్ట 3వ పాదం, వృషభలగ్నంలో జన్మించారు. ప్రస్తుతం శని/రాహు దశ నడుస్తున్నాయి. ప్రస్తుతం మీ జాతకరీత్యా అష్టమశని 2009 సెప్టెంబర్ నుంచి 2012 దాకా వుంది. ఆ కారణంగా మరియు శని, రాహు దశల కారణంగా మీకు తప్పనిసరిగా వైవాహిక సమస్యలుంటాయి.

**పరిష్కారాలు:** మీకు పడమర ముఖం పనికిరాదు. గోమేధికం వంటి రత్నం ధరించకూడదు. ప్రతి శనివారం దేవాలయ సందర్శన 19వారాలపాటు చేయండి. నీలం (మయూర నీలం) + ఎమరాల్డ్ (పచ్చ) కలిపి కుడిచేతి మధ్యవేలికి ధరించండి. శని, గురు, రాహు గ్రహాలకు జపం చేయించండి. దుర్గ గుడిలో కుంకుమ పూజ చేయిస్తే చాలా మంచి ఫలితాలు ఉంటాయి. అయితే పైన చెప్పినవన్నీ సక్రమంగా చేయాలి.

★★★

**నా పుట్టినతేదీని ఖచ్చితంగా తెలియదు. అయితే మా పెద్దవాళ్ళు చెప్పిన ప్రకారం ప్రకారం నేను 25-6-69 తేదీన ఉదయం 7-35 ని॥లకు జన్మించాను. నేను 15 సంవత్సరాల నుండి చేసిన అప్పు పెరిగిపోయింది. ఎంత ప్రయత్నించినా, ఖర్చులు తగ్గించినా ఫలితం లేదు. రాబడి అంతంతమాత్రం. ఏమి చేయాలో తెలియడం లేదు. దయచేసి మార్గం తెలియజేయండి.**

**- సనకా శ్రీనివాసరావు (శ్రీను)**

మీ జన్మతేదిని బట్టి మీది చిత్త 4వ పాదం, కర్కాటక లగ్నం అయ్యింది. ప్రస్తుతం శని/ రాహు దశలు నడుస్తున్నాయి. మీకు ఏలినా టి శని నడుస్తున్నది. 2013 వరకు జాగ్రత్త అవసరం. మీరు కుడిచేతి చూపుడు వేలికి కనకపుష్యరాగం ధరించి ప్రస్తుతం ఉన్న ఇల్లు (ఆగ్నేయ దిశలో ఉంది) సరిచేసుకుని ప్రతి శనివారం దేవాలయం సందర్శన చేస్తే... 2013 దాకా ఇబ్బందులున్నా కొంతవరకు ఊరట కలుగుతుంది.

★★★

**నా పుట్టిన తేది 7-4-85, సమయం ఉదయాత్పూర్వం 12 గంటల 48 ని॥లు (తెల్లవారితే 7వ తేది). నాకు ప్రభుత్వ ఉద్యోగం ఎప్పుడు వస్తుంది?**

**- రవిచంద్ర, శ్రీకాకుళం**

మీది స్వాతి నక్షత్రం 4వ పాదం, కర్కాటక లగ్నం. ప్రస్తుతం శని/రాహు దశ నడుస్తున్నాయి. ఈ దశ 2011 సెప్టెంబర్ దాకా ఉన్నది. ఒకవైపు ఏలినాటి శని, మరోవైపు బాధకదశ వల్ల కష్టానికి తగిన ప్రతిఫలం తక్కువ. సరైన పరిహారాలు పాటించడం అత్యవసరం.

★★★

**నేను తేది 6-3-81న ఉదయం 2-40 ని॥లకు (తెల్లవారితే 6వ తేది) పుట్టాను. నాకు నా జన్మనక్షత్రం, రాశి, లగ్నం తెలియజేయండి. అలాగే నా వివాహం ఎప్పుడు జరుగుతుంది? ఎలాంటి అమ్మాయి భార్యగా దొరుకుతుంది? నా దశ, అతర్దశలు తెలపండి. నా వైవాహిక జీవితం, దాంపత్య స్థానం ఎలావుందో తెలపండి. నా జాతకం ప్రకారం ఏ రత్నం ధరించాలి? అలాగే నాకు ఏ దిశ ఫ్లాటు, ఏ ద్వారాలు పనికి వస్తాయి సవిరంగా తెలపండి.**

**- బి.సురేష్‌కుమార్, పెట్టేరు**

మీ జన్మతేదిని బట్టి మీది శతభిషం 3వ పాదం, ధనుర్లగ్నం. శని/రాహు దశలు నడుస్తున్నాయి. మీ జాతకం ప్రకారం రూబీ, పుష్యరాగం కలిపి ధరించాలి. మీకు ఉత్తర దిశ పనికిరాదు. తూర్పు, దక్షిణం పనికొస్తాయి. మీ వైవాహిక జీవితం గురించి తెలుసుకోవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకొని కలవండి. స్థలాభావం వల్ల పూర్తి వివరాలు తెలపడం సాధ్యపడదు. మీ జీవిత విశేషాలన్నీ పత్రికాముఖంగా తెలపడం సరైన పద్ధతికాదు. కనుక పర్సనల్‌గా కలవండి.

★★★

**నేను తెనాలిలో తేది 23-2-47వ సంవత్సరంలో పుట్టాను. నా భవిష్యత్తు ఎలా ఉంటుంది. నేను తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమైనా ఉన్నాయా తెలుపగలరు.**

**- షేక్ అబ్దుల్ కరీం, తెనాలి**

మీది మీనరాశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కుంభలగ్నం. ప్రతి శుక్రవారం తప్పకుండా మసీదుకు వెళ్లండి. ఇప్పటిదాకా ఎలావుంది, భవిష్యత్తులో ఎలా ఉండబోతోంది అనే పూర్తి వివరాలు జాతకచక్రం వేసి చెప్పాలి. ఒకటి రెండు సమస్యలకు క్లుప్తంగా సమాధానం ఇవ్వవచ్చు, కాని పూర్తి వివరాలు ఇవ్వడానికి కుదరదు. స్థూలంగా చెప్పాలంటే మీ భవిష్యత్తులో ఎటువంటి మార్పు లేదు.

## విజ్ఞులైన పాఠకులకు మీ పద్మజారాణి మనవి...

ముందుగా... ఈ శీర్షికను విశేషంగా ఆదరిస్తున్న మీకు కృతజ్ఞతలు. చాలామంది పాఠకులు ఫోన్ చేసి పూర్తి జాతకం అడుగుతున్నారు. పూర్తి వివరాలు లేకుండా ఇప్పటికిప్పుడు నా భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలపమని అసంఖ్యాకంగా మాకు ఫోన్లు వస్తున్నాయి. పూర్తి వివరాలు లేకుండా ఫోన్ ద్వారా జాతకం చెప్పడం సాధ్యపడదు. ఈ విషయం ఈ శీర్షిక ద్వారా పాఠకుల పలుమార్లు తెలియజేసి ఉన్నాం. మీకు పూర్తి జాతకం కావలంటే పక్కనే ఇచ్చిన కూపన్ నింపి పంపించండి. ఫోన్‌లో చెప్పడం సాధ్యపడదని పాఠకులు గమనించాలి. రోజూ వచ్చే ఫోన్ కాల్స్‌తో ఇబ్బందికి గురవుతున్నాము. దయచేసి ఫోన్‌లో జాతకం అడగకూడదని మరోసారి మనవి చేస్తున్నాను.

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : ..............................

**పుట్టిన తేదీ** : ..............................

**పుట్టిన సమయం** : ......................

**పుట్టిన వూరు (మండలం)** : .............

**ప్రశ్న** : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'

'సూర్య' ఆదివారం

*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*

*ఫ్యాక్స్: 040 2360 0024*

sunday@suryaa.com